సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 169
గురువారం | 10 ఏప్రిల్ 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ త్రయోదశి రా.1.01, పుబ్బ మ.12.58 వర్జ్యం రా.8.45 నుంచి 10.28 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.01 నుంచి 10.50 వరకు తిరిగి మ. 2.54 నుంచి 3.42 వరకు

# ఏపీకి కేంద్రం మరోవరం




కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులపై చర్చించి వాటికి అనుమతులిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది కేంద్రం. ఇందులో భాగంగా ఎప్పుడు నుంచో పెండింగ్లో ఉన్న తిరుపతి కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

- తిరుపతి - కాట్పాడి లైన్ డబ్లింగ్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు పెద్దపీట
- ఈప్రాజెక్ట్ కోసం కేంద్రం రూ.1,332 కోట్ల భారీ నిధుల మంజూరు.
- పధానమంత్రి కృషి సించాయీ యోజన కు ఉప పథకం
- ఎంసీఏడీడబ్ల్యూఎం) ఆధునికీకరణకు ఆమోదం
- రైతుల ఆదాయాన్నీ పెంచేలా కేబినెట్లో పలు కీలక నిర్ణయాలు

వివరాలు-6లో

## నష్టాల్లో మార్కెట్లు


5 లో

- 379 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 136 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 3 శాతానికి పైగా పతనమైన ఎస్బీఐ షేర్లు

## దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు

3 లో

- గంటకు 4050 కి.మీ వేగంతో గాలులు
- తెలుగు రాష్ట్రాల్లో ఈ వర్ష సూచనల ప్రభావం
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

# సొంత ఆదాయంతోనే వృద్ధి

- పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు


2 లో

రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసు లు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాల యంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

# ట్రంప్ సలహాదారుడు ఓ మూర్ఖుడు..

- చైనాపై 104 శాతం సుంకాలు విధించిన అమెరికా
- అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన డ్రాగాన్
- పీటర్ నవారో లక్ష్యంగా మస్క్ తీవ్రస్థాయి విమర్శలు చేసిన మస్క్

బీజింగ్ అమెరికా , చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజు రోజుకీ తీవ్రమవుతూనే ఉంది. అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికలను చైనా పట్టించుకోకపోవడంతో, తాజాగా చైనాపై మరోసారి భారీ స్థాయిలో సుంకాలు విధించారు. దీంతో చైనాపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరుకున్నాయి. ఈ సుంకాలు ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయి అని అధ్యక్ష భవనం వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు.


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి



3 లో

- రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతోంది
- రాష్ట్రాల హక్కులను కబళిస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు.

## మోడీకి వ్యతిరేకంగా పోరాడదాం

- బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు
- వాళ్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ నాయకత్వంలో బీజేపీని తరిమికొట్టాలి
- గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ నిర్ణయాలు
- దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ నాయకత్వంలో ప్రయత్నం
- గాడ్సే ఆలోచన విధానాన్ని వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి మోదీ యత్నం
- గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలి
- రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు
- మోడీ మణిపూర్‌లో మంటలు రాజేశారు
- అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దేశంలో గాడ్సే ఆలోచన విధానాన్ని వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృాత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ల గడ్డపైన, సబర్మతీ నది ఒడ్డున రెండు రోజులుగా మనం మేధో మదన (చింతన్ బైఠక్) సదస్సు జరుపుకుంటున్నాం.


3 లో

## జగన్ పర్యటన ఓ డ్రామా

- ఒక క్రిమినల్ నాయకుడిగా ఉంటే పరిస్థితి ఇలానే ఉంటుంది
- జగన్ హయాంలో 2800 టీడీపీ సానుభూతిపరులు,కార్యకర్తలు హత్యకు గురయ్యారు
- హెూం మంత్రి అనిత విమర్శలు


2 లో

సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోని పాపిరెడ్డి పల్లి లో దారుణ హత్యకు గురైన పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళిన జగన్ పర్యటన పైన శాఖ మంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నిన్నటి జగన్ టూర్ ఓ డ్రామాను తలపించిందని, ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని హోమ్ మంత్రి పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




ఇంటితోపాటు రాజధానిని కూడా చకచకా నిర్మించండి సార్

## జగన్... ఇదేనా? నీ సభ్యత


2 లో

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్
- చంద్రబాబు, లోకేశ్ ను చూసి హుందాగా వ్యవహరించడం నేర్చుకో
- వైసీపీ పాలనలో ఎన్నో హత్యలు
- వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు అభాగ్యులు
- వారందరినీ ఆనాడెందు పరామర్శించ లేదు..?
- శవ రాజకీయాలు నీకు అలవాటే...
- తండ్రి, చిన్నాన్న శవాలతో రాజకీయాలు చేశావ్
- పోలీసులను తిట్టడానికే పాపిరెడ్డిపల్లి వచ్చావా..?
- జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం

## ఏపీకి తెలంగాణ నీళ్లు

- రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన కొనసాగుతుంది..
- ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు
- మాజీమంత్రి జగదీష్ రెడ్డి


3 లో

తెలంగాణ నీళ్లను ఏపీ ప్రభుత్వం దోచుకొని పోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు.

## బీసీల చైతన్యమే లక్ష్యం



3 లో

- ఈనెల ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికగా 15న ఆవిర్భావ సభ
- మేధావులకు, జర్నలిస్టులకు, ఆలోచనపరులకు, కవులు కళాకారులకు ఆహ్వానం
- అందరి ఆలోచనలతో ముందుకు వెళ్తాం
- ఇప్పటికే 9 నెలలుగా ఎన్నో సమావేశాలు
- బీసీల చైతన్యానికి శ్రీకారం చూడతాం
- గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం
- మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు

## ఫ్రాన్స్‌తో భారత్ అతిపెద్ద డీల్

- రూ. 63,000 కోట్లతో నేవీకి 26 రఫేల్ మెరైన్ జెట్‌లు
- నాలుగైదేళ్ల తర్వాతే డెలివరీ షురూ
- ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యలో మోహరింపు


6 లో

ఫ్రాన్స్‌తో అతిపెద్ద ఫైటర్ జెట్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది భారత్. ఇందులో భాగంగా రూ. 63వేల కోట్లతో 26 రఫేల్ మెరైన్ జెట్లను కొనుగోలు చేయనుంది. దీనికి సంబంధించిన ఒప్పందాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ మంగళవారం ఆమోదించింది.



# సీఎం ఇంటి నిర్మాణానికి భూమి పూజ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది అంటూ లోకేశ్ పేర్కొన్నారు.



# రాష్ట్ర సొంత ఆదాయంతోనే వృద్ధి

● పన్ను ఎగవేతలకు ఏఐతో చెక్ పెట్టండి ● ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా, పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

**పన్నుఎగవేతలు ఉండకూడదు :** మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింతం వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ. 1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

**రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి :** 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది.

**నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్ :** కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు.

# ఏపీకి వరాల జల్లు

● రెండు రోజుల క్రితం రూ.4 వేల కోట్లు విడుదల
● నేడు గ్రీన్ ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్
● తిరుపతి పాకాల కాట్పాడి మార్గానికి డబ్లింగ్ పనులకు ఆమోదం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి వరుస శుభవార్తలు అందుతున్నాయి. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి 4000 కోట్లకు పైగా కేంద్రం నిధులు విడుదల చేసిన సంగతి మరువకముందే.. బుధవారం ఏపీకి కేంద్రం రెండు శుభవార్తలు వినిపించింది. అమరావతి - హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా మరో గుడ్ న్యూస్ వినిపించింది. తిరుపతి పాకాల కాట్పాడి మార్గంలో డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రూట్లో 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో విలేకర్ల సమావేశం నిర్వహించిన రైల్వే మంత్రి.. ఏపీకి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కీలక వివరాలు వెల్లడించారు. ఈ క్రమంలోనే రూ. 1,332 కోట్లతో తిరుపతి పాకాల కాట్పాడి డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు తిరుపతి పాకాల కాట్పాడి మార్గంలో డబ్లింగ్ పనులతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని. దీంతో ఈ ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ మార్గంలోనే తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట వంటి దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి పాకాల కాట్పాడి డబ్లింగ్ పనులు పూర్తి అయితే ఈ ప్రాంతాలకు మరింత మంది సందర్శకులు వచ్చే వీలుందన్నారు.



# జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

● ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో స్మశానవాటికని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపట్టాలి
● ధర్మవరం డివిజన్ నందు అర్హులందరికీ ఇంటి గృహ నిర్మాణాలకు అందజేయడానికి చర్యలు చేపట్టాలి
● ధర్మవరం నియోజకవర్గంలో పలు చెరువులు అభివృద్ధి చేయడానికి ఎంత నిధులు అవసరమో నివేదికలు సిద్ధం చేయాలి
● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా ధర్మవరం నియోజకవర్గం నందు చెరువుల అభివృద్ధి చేయడానికి ఎంత మేరకు నిధులు అవసరమో నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుండి మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా ప్రతి శాఖ కూడా సక్రమంగావ్యవహరించాలని సూచించారు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమన్వయంతో పనిచేస్తే అన్ని కార్యక్రమాలూ విజయవంతంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముదిగుబ్బ మండలంలోని యోగి వేమన రిజర్వాయర్ ప్రాజెక్టును సుమారు 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 85 చెరువులలో అభివృద్ధి చేయడానికి 96 పనులు ఆమోదించి ప్రభుత్వానికి 179.9 లక్షల రూపాయలు నిధులు అవసరమని నివేదికలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ట్రిబుల్ ఆర్ ద్వారా 21 చెరువుల అభివృద్ధి చేయడానికి 795 లక్షల రూపాయలు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదికల సమర్పించడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా, పీఏబీఆర్ ద్వారా కాలువల ద్వారా 14 చెరువులు నీరు అందజేయుచున్నామని తెలిపారు. నియోజకవర్గంలో తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం అర్బన్ నందు తీవ్ర నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, రక్షిత నీటి పథకాలు సమగ్రంగా సమీక్షించారు. ధర్మవరం మున్సిపాలిటీ నందు ఉన్న స్మశాన వాటికి అభివృద్ధి చేయడానికి హైదరాబాదులో ఉన్న మహాప్రస్థానం లాగా తీర్చిదిద్దడానికి అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలనేది ప్రభుత్వం యొక్క ఎజెండా అన్నారు. రాబోయే 5 సంవత్సరాల కాలంలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇది వరకే లబ్ధి పొందిన వారి పునాదులకు ఇంటి నిర్మాణం జరిగిన వారందరిని ఇంటిని నిర్మించడానికి సంబంధ శాఖ అధికారులతో కృషి చేయాలని తెలిపారు నియోజక వర్గంలో సుమారు 15830 ఇల్లు నిర్మాణాలు నిర్మించడానికి ఆమోదం తెలిపి ఉన్నామని, నియోజకవర్గంలో అర్బన్ ప్రాంతాలలో 13 వేల ఇల్లు నిర్మాణాలు పనులుదశల వారుగాజరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ అధికారి విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ అధికారి మల్లికార్జునప్ప, హౌసింగ్ అధికారి శంకరయ్య, ఎస్ సి పి ఆర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు

# జగన్ పర్యటన ఓ డ్రామా

● ఒక క్రిమినల్ నాయకుడిగా ఉంటే పరిస్థితి ఇలానే ఉంటుంది
● జగన్ హయాలో 2800 టీడీపీ సానుభూతిపరులు,కార్యకర్తలు హత్యకు గురయ్యారు ● హెూం మంత్రి అనిత విమర్శలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోని పాపిరెడ్డి పల్లి లో దారుణ హత్యకు గురైన పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళిన జగన్ పర్యటన పైన శాఖ మంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నిన్నటి జగన్ టూర్ ఓ డ్రామాను తలపించిందని, ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని హోమ్ మంత్రి పేర్కొన్నారు. కావాలనే సీన్ క్రియేట్ చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఐపిసి సెక్షన్ల ప్రకారం కాకుండా వైసిపి సెక్షన్ల ప్రకారం పోలీసులు వ్యవహరించారని గుర్తు చేశారు. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ప్రాంతం కావడంతో 1100మంది పోలీసులను పెట్టామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మాత్రమే భద్రత కట్టుదిట్టంగా చేశామని ఆమె పేర్కొన్నారు. వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్లు పెట్టి, కావాలని ఒక సీన్ క్రియేట్ చేయాలని చూశారని వంగలపూడి అనిత పేర్కొన్నారు. క్రిమినల్ నాయకుడిగా ఉంటే ఇలాగే ఉంటుంది ఒక క్రిమినల్ నాయకుడిగా ఉంటే ఎలా ఉంటుందో నిన్న తెలిసిందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసిపి నేతలు కార్యకర్తలు హెలిపాడ్ దగ్గరకు కూడా తోసుకుంటూ నెట్టుకుంటూ వచ్చారని, దీంతో కొంతమంది పోలీసులకు గాయాలు అయ్యాయని వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇంతా చేసి పోలీసులను తప్పుపడుతున్నారు అంటూ మండిపడ్డారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ అరాచక పాలన గుర్తొచ్చింది 12:42 కి రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయిందని అయినప్పటికీ కొద్ది నిమిషాల్లోనే చాపర్ బయలుదేరి పోయిందని ఇదంతా క్రిమినల్ లీడర్ ప్రీ ప్లాన్ అంటూ హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. జగన్ ప్లాన్ చూసిన తర్వాత ఈ విధంగా కూడా ఆలోచిస్తారా అనిపించిందని ఆమె అన్నారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. చంద్రబాబు పై విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన మర్చిపోతారా? చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదని అనిత గుర్తు చేశారు. ముసుగులేసుకుని కస్టోడియల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా అంటూ ప్రశ్నించారు. ఇక అటువంటి సంస్కృతి తమకు లేదని చెప్పారు. ఇప్పటి సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రి మీద అనేక కేసులు ఉన్నాయని ఇవన్నీ తమ ప్రశ్నించడం వల్ల పెట్టారని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్న కూటమి

● నాసి రకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేసిన వైసీపీ
● లోపాలు లేని నూతన మద్యం పాలసీని అందుబాటులోకి తీసుకువచ్చాం ● మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని, పలురకాల దోపిడీలతో ప్రభుత్వాన్ని నాశనం చేస్తే తమ ప్రభుత్వం పటిష్టమైన, పారదర్శక విధానాలతో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేని నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనుల, భూగర్భ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావేరి సమావేశ మందిరంలో ఈరోజు ఆయన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం కొల్లు రవీంద్ర ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్లలో రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకుని కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారన్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపడమే కాక మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్ది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీశారన్నారు. ఫలితంగా గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టామని, అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపుల్ని కేటాయించామని చెప్పారు. పారదర్శక లైసెన్స్ కేటాయింపు కారణంగా సుమారు 90వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగిందని, సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగ్గా, మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయామన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యం.. ప్రభుత్వానికి ఆదాయం కాపాడే విధంగా పాలసీని తీసుకొచ్చి 350కి పైగా నాణ్యమైన మద్యం బ్రాండ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఇటు బెల్టు షాపులను పూర్తిగా తొలగించి, నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారని అంటూ వారి హయాంలో క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో జరిగిన దాదాపు లక్ష కోట్ల లావాదేవీలపై సీఐడీ విచారణ జరుగుతోందన్నారు. అంతకుముందు జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.



# అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఏపీ సరైన వేదిక

● ముంబయిలో జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్‌లో జాతీయ,అంతార్జాతీయ హోటల్స్, ● ట్రావెల్స్ ప్రతినిధులతో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ● తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు.. ఏపీకి రమ్మని ఆహ్వానాలు ● ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 8-10 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హోటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పంచాయతీ రాజ్ శాఖలో సమూల సంస్కరణలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నో ఏళ్లుగా పంచాయితీ రాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న పదోన్నతలకు నోచుకోని ఉద్యోగులకు ఎట్టికేలకు ఈ రోజు జీఓ ఎంఎస్ నెంబర్ 35 బుధవారం విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈజీఓలో ఇంతవరకు ఎంపిడిఓ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ విస్తరణ అధికారులు క్యాడర్ డిప్యూటీగా మార్పు చేస్తూ జీ ఓ విడుదల చేశారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోని వేలాది మంది ఉద్యోగులకు ఉపశమనం లభించింది.

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు, ఉద్యోగులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఇంతవరకు ఎంపిడిఓ పోస్టులు భర్తీ డైరెక్ట్ రికట్మెంట్ ద్వారా చేపట్టేవారని.. దీన్ని నూతన జీఓ ప్రకారం రద్దు చేశారని స్పష్టం చేశారు. ఇక నుండి ఎంపిడిఓలు పదోన్నతుల ద్వారా మాత్రమే వస్తారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న నూతన జీఓ 35 ను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు జీ ఓ విడుదల చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి చారిత్రిక నిర్ణయానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు..ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచా యతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ మరియు పవన్ కళ్యాణ్ ఓఎస్డీ వెంకట కృష్ణలకు పంచాయతీ సంఘ నేతలు మరియు ఉద్యోగలు అభినందనలు తెలిపారు.

# జగన్... ఇదేనా? నీ సభ్యత

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్ ● చంద్రబాబు, లోకేశ్ ను చూసి హుందాగా వ్యవహరించడం నేర్చుకో ● వైసీపీ పాలనలో ఎన్నో హత్యలు ● వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు అభాగ్యులు ● వారందరినీ ఆనాడెందు పరామర్శించ లేదు..? ● శవ రాజకీయాలు నీకు అలవాటే... ● తండ్రి, చిన్నాన్న శవాలతో రాజకీయాలు చేశావ్ ● పోలీసులను తిట్టడానికే పాపిరెడ్డిపల్లి వచ్చావా..? ● వారే లేకుంటే తిరిగి ఇంటికి వెళ్లేవాడివా..? ● జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాధ్యతగా వ్యవహరించాల్సిన మాజీ ముఖ్యమంత్రి జగన్ దిగజారుడు మాటలు మాట్లాడడం బాధాకరమని పోలీసుల బట్టలు ఊడదీసి కొడతామనడం ఎంతవరకు సబబు అని, భావి తరాలకు ఆయన ఏమి చెప్పదలచుకున్నారని, ఇదేనా నీ సభ్యత అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి మంత్రి సవిత ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, మీ ఉనికిని చాటుకోడానికి పాపిరెడ్డిపల్లికి వచ్చారన్న అందరికీ తెలుసన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో బుధవారం ఆమె మాట్లాడారు. జగన్ పాలనను చూసి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని, అధికారంలో 30 ఏళ్లు అధికారంలో ఉంటామని కలలుగన్నారని, ఆ కలలు కల్లలు కావడంతో ఆయన కు మతిభ్రమించిందని మంత్రి ఎద్దేవా చేశారు. మీరు హుందా వ్యవహరిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తే పరిశీలిస్తామన్నారు. అంతేగాని, ప్రజలను రెచ్చగొట్టేలా, వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదన్నారు.

**జగన్ కు శవ రాజకీయాలు అలవాటే... :** ముందు నుంచీ జగన్ కు శవ రాజకీయాలు అలవాటుగా మారాయని మంత్రి సవిత అన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దుర్మరణం ఘటనను కూడా రాజకీయానికి వాడుకున్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వైఎస్ మృతి చెందిన ప్రాంతానికిగాని, మృతదేహాన్ని తీసుకొచ్చిన సమయంలోకి కర్నూలుకు గాని, ఎయిర్ పోర్టు కు తీసుకొచ్చినప్పుడుగాని జగన్ అక్కడికి రాలేదన్నారు. తండ్రిలేని వాడనంటూ హైదరాబాద్ లో ఉండి సీఎం కావడానికి శవ రాజకీయాలకు తెర తీశారన్నారు. తరవాత చిన్నాన్న వైఎస్ వివేకానంద హత్య ఘటనను కూడా రాజకీయం చేసుకుని లబ్ధిపొందారన్నారు. జగన్ కు శవ రాజకీయాలు అలవాటుగా మారాయన్నారు.

**ఆనాడు ఎందుకు పరామర్శించలేదు..? :** సీఎం జగన్ గా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎందరో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారెందరో హత్యలకు గురయ్యారని, మరెందరో అమాయకులు వేధింపులు తాళలేక బలవన్మరణాలకు పాల్పడ్డారని మంత్రి సవిత తెలిపారు. తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన తమ్ముడిని పెట్రోల్ వేసి తగుల బెట్టారన్నారు. కర్నూలులో వైసీపీ దౌర్జన్యాలను తాళలేక ఓ కుటుంబం మొత్తం రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. మీ పాలనలో కురుబ అలివేలమ్మను జుట్టు కత్తిరించి, వైసీపీ నాయకులు కొట్టి కొట్టి ఇబ్బందులు పెట్టారని, కురుబ అక్కులప్ప, కురుబ నాగరాజును ఇళ్ల నుంచి బయటకురాకుండా ఎంతగానో వేధించారని అన్నారు. బిత్తపల్లి మండల పత్యాపురం గ్రామంలో రాజు అనే వ్యక్తిని వైసీపీ గూండాలు కిరాతకంగా చంపేశారన్నారు. మిల్క్ డెయిరీ డీడీ కురుబ శ్రీనివాసులపై తప్పుడు కేసులు పెట్టించి...వేధించి ఆయన మరణానికి అప్పటి వైసీపీ నాయకులు కారణమయ్యారన్నారు. వైసీపీ అక్రమాలను ప్రశ్నించిన ఎండీ నాగభూషణంను ఉద్యోగం నుంచి వెళ్లిపోయేలా మానసిక వేదనకు గురిచేశారన్నారు. వారెవరినీ ఆనాడు ఎందుకు పరామర్శించలేదని జగన్ ను మంత్రి సవిత ప్రశ్నించారు. ఆనాడు కురుబలకు ఎంతో అన్యాయం జరుగుతున్నా ఏనాడూ స్థానిక వైసీపీ నాయకులుగాని, కురుబ సంఘ నాయకులుగాని ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. తాము పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల గురించి పోరాడతామన్నారు.

**పోలీసులే లేకుంటే తిరిగి వెళ్లేవాడివా..? :** 2014-19 మధ్య జగన్ పాదయాత్రకు పోలీసులే భద్రత కల్పించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆనాడు పోలీసులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి జగన్ కు రక్షణ కల్పించారన్నారు. 2019-24లో పోలీసులకు ఇష్టం లేకపోయినా వారి మెడపై కత్తిపెట్టి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేయించుకున్నారని ఆరోపించారు. అధికారం కోల్పోయాక, పోలీసులు తమ విధులు నిర్వహిస్తుంటే, వారిపై అసభ్యకరంగా మాట్లాడడం సరికాదని, సంస్కారం నేర్చుకోవాలని జగన్ కు హితబోధ చేశారు. పాపిరెడ్డిపల్లి నుంచి జగన్ ఇంటికి వెళ్లడానికి కూడా పోలీసుల రక్షణే అవసరమైందన్న విషయం కూడా గుర్తించుకోవాలని అన్నారు. పరామర్శకు వచ్చారా... పోలీసులను తిట్టడానికి వచ్చారా..? అని జగన్ ను మంత్రి సవిత ప్రశ్నించారు.

**చంద్రబాబు, లోకేశ్ ను చూసి నేర్చుకో.. :** అయిదేళ్ల పాటు ప్రతిపక్ష నాయకుడిగా సీఎం చంద్రబాబునాయుడు ఎంతో హుందాగా వ్యవహరించారని మంత్రి సవిత తెలిపారు. ప్రజావేదిక కూల్చినప్పుడుగాని, అనపర్తిలో ఆరు కిలోమీటర్లు నడిపించినప్పుడుగాని, రాజకీయ హత్యలు జరిగినప్పుడుగాని ఎంతో హుందాగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని నిలదీసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. మంత్రి నారా లోకేశ్ ను యువగళం పాదయాత్రలో అడగడుగునా అడ్డుకున్నారన్నారు. మైక్ ఇవ్వకుండా, నిలబడనీయకుండా చేశారన్నారు. ఆరోజు లోకేశ్ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు, లోకేశ్ లను చూసి హుందాగా ఎలా వ్యవహరించాలో నేర్చుకోవాలని జగన్ కు మంత్రి సవిత హితవు పలికారు.

# ఐపీఎస్ అధికారి జాషువాకు నిరాశ

## ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఐపీఎస్ అధికారి జాషువాకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది.. పల్నాడులో స్టోన్ క్రషర్ వేధింపుల కేసులో జాషువాపై ఏసీబీ తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వటానికి నిరాకరించింది.. పల్నాడులో స్టోన్ క్రషర్ యాజమాన్యం నుంచి డబ్బులు బలవంతంగా వసూలు చేసినట్టు జాషువాపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం విదితమే..

అయితే, ఈ కేసు క్వాష్ చేయాలని జాషువా దాఖలు చేసిన పిటిషన్ పై నేడు హైకోర్టు విచారణ జరిపింది.. కాగా మాజీ మంత్రి విడదల రజిని, ఆమె మరిది విడదల గోపి వసూలు చేసినట్టుగా కేసు నమోదు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు జాషువా లాయర్.. ఫిర్యాదుదారుడి నుంచి డబ్బు డిమాండ్ చేసినట్టు త్వై ఎలాంటి ఆరోపణలు లేవని.. అవినీతి నిరోధక చట్టం కింద నాపై నమోదు చేసిన సెక్షన్లు చెల్లుబాటు కావని.. రాజకీయ వర్గాల మధ్య ఉన్న వివాదంలోకి నన్ను లాగారంటూ.. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని నాపై కేసును కొట్టివేయాలంటూ జాషువా హైకోర్టుకు విన్నించారు.. అయితే డబ్బుచెల్లించాల్సిందేన్ని ఒత్తిడి చేసింది మాత్రం అప్పట్లో విధుల్లో ఉన్న జాషువా అని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.. పూర్తి వివరాలు సమర్పించాలని ఏసీబీ అధికారులను ఆదేశించి హైకోర్టు తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది.



# దక్షిణాదిన వర్షాలు

● గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు
● తెలుగు రాష్ట్రాల్లో ఈ వర్ష సూచనల ప్రభావం
● అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 (బుధవారం) నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 4050 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

# మోడీకి వ్యతిరేకంగా పోరాడదాం

● బ్రిటీషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు ● వాళ్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ నాయకత్వంలో బీజేపీని తరిమికొట్టాలి ● గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ నిర్ణయాలు ● దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ నాయకత్వంలో ప్రయత్నం ● గాడ్సే ఆలోచన విధానాన్ని వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి మోదీ యత్నం ● గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలి ● రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు ● మోడీ మణిపూర్‌లో మంటలు రాజేశారు ● అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః దేశంలో గాడ్సే ఆలోచన విధానాన్ని వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృఎత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడారు.

మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ల గడ్డపైన, సబర్మతీ నది ఒడ్డున రెండు రోజులుగా మనం మేధో మదన (చింతన్ బైఠక్) సదస్సు జరుపుకుంటున్నాం. అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యాం. గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నాం. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారు.. వాటికి వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోదీ మణిపూర్లో మంటలు రాజేశారు.. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారు. మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు. రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం. కుల గణనపై రాహుల్ గాంధీ లోక్సభలో మాట్లాడతారనే భయంతో ఆయనకు లోక్సభలో మోదీ మైక్ ఇవ్వ లేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది.. ఈ లెక్కన 20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి...ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు. దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా. గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా. తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం. గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా.. మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృఎత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్తో మాకు హృఎదయపూర్వకమైన బంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం వల్లభాయ్ పటేల్ ఇచ్చారు.. తెలంగాణను మాకు సోనియా గాంధీ అందించింది. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒక్కటే చెబుతున్నా... సోనియా గాంధీ నాయకత్వంలో మేం బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం. బీజేపీని అడ్డుకుంటాం.. వారిని ఎవరూ



క్షమించరు. గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30 ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు.. .కానీ బ్రిటిష్వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు. బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు... బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలి. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి..

తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని నా విజ్ఞప్తి అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## 25.41 కోట్ల వ్యయంతో
# భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా, రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది. భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్, ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీరామచంద్రస్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను, పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు, ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం సుమారు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్, మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది. నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి-4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. డోర్నకల్-మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. ద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి/ముగిస్తాయి, 2 రైళ్లు ఆగుతాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులలో భాగంగా స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు, ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాట లిఫ్ట్ , ఎస్కలేటర్ ఏర్పాటు, ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు, ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు, ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం, వెయిటింగ్ హాల్ అభివృద్ధి, స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల, స్టేషన్ ప్రాంతాలలో కళలు సాంస్కృతిక చిత్రీకరణ, ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవాటిల్లో ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి. రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

## రాజ్యాంగాన్ని మారిస్తే ఊరుకోం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని రాజ్యాంగ మార్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కాంగ్రెస్ నాయకులు తేల్చి చెప్పారు. ఏఐసిసి ఇచ్చిన జై బావు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అక్కడినుంచి కాలనీ రమ్య గ్రౌండ్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి పట్నం సునీత రెడ్డి నాయకులు బండి రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఇంచార్జ్ ఉజ్మా షకీలా మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమన్నారు .మహాత్మా గాంధీని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని అవమానిస్తూ కేంద్ర హోం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు.రాజ్యాంగ పరిరక్షకులు గా ఉండాల్సిన మోడీ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బి బ్లాక్ పట్లోళ్ల నాగిరెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీల్ యాదవ్, దండగులు యాదగిరి, వుప్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

# బీసీల చైతన్యమే లక్ష్యం

● ఈనెల ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికగా 15న ఆవిర్భావ సభ ● మేధావులకు, జర్నలిస్టులకు, ఆలోచనపరులకు, కవులు కళాకారులకు ఆహ్వానం ● అందరి ఆలోచనలతో ముందుకు వెళ్తాం ● ఇప్పటికే 9 నెలలుగా ఎన్నో సమావేశాలు ● బీసీల చైతన్యానికి శ్రీకారం చూడతాం ● గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం ● మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల రాజకీయ చైతన్యానికి మన ఆలోచన సాధన సమితి (మాస్) ను స్థాపిస్తున్నట్లు మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు ప్రకటించారు. బుధవారం హైదరాబాదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ మన ఆలోచన సంస్థ ద్వారా గత 9 నెలల నుండి మీ అందరితో, బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సంస్కృఎతిక పరంగా, ఎందుకు అభివృఎద్ధిచెందా లేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అనేకసార్లు మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో చర్చలు సమావేశాల, శిక్షణా శిబిరాలు, మరియు, ఓరియంటేషన్ క్లాసెస్, ద్వారా మీ అందరి ఆలోచనలు అభిప్రాయాలు తీసుకొని మన ఆలోచన సాధన సమితి ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా గ్రామస్థాయి నుండి బీసీలను/కులవృఎత్తులు చేసుకునే వాళ్లను చైతన్యపరిచి, బీసీ భావజాలాన్ని వ్యాప్తి చేయాలని మనమందరం ఉమ్మడిగా కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈనెల 15వ తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ నిర్వహించాలని అనుకున్నాము దానికి మనం అందరం కలిసి ఒక అడుగు ముందుకు వేసి మనతో పాటు ఇంకా ఇద్దరిని తీసుకోని వచ్చి మన ఆలోచన సాధన సమితి సభను విజయవంతం చేయాలని కోరారు. మన ఆలోచన సాధన సమితి భవిష్యత్తు కార్యచరణ విషయంపై ఆవిర్భావ సభలో వివరిస్తామన్నారు. కార్యక్రమంలో గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, నేరేల దేవేంద్ర జీ,వూస నర్సింహ, సిలివేరు శంకర్, గుండ్ల ఆంజనేయులు గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, పెదవురే బ్రాహ్మణ, దశరథ్ సాగర్, శంకర్ గంగవుత్ర, చుకల సత్యనారాయణ, ఆళ్వారు బాలరాజు నయీ, అందెపాటి రమేష్ నయీ, యారాల ప్రకాష్ రజక,గోధ మల్లికార్జున్ గౌడ్, కైరంకొండ నర్సింగ్ రావు, ఆలేటి యాదగిరి సాగర్, సుంచు శ్రీనివాస్ నేత, కడారి వెంకటేష్ గౌడ్,మమత గౌడ్, దుర్గా రాణి రజక, డాక్టర్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### మాజీ ఐపీఎస్ పాస్‌పోర్టు రద్దు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కీలక సూత్రధారి అయినటు వంటి మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావుకి కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు అయినట్లు సిటీ పోలీస్ కి కేంద్ర సర్కార్ నుంచి సమాచారం వచ్చినట్లు తెలుస్తుంది. కాగా, ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసు ప్రక్రియ మొదలైనట్లు సిటీ పోలీస్ కి సీబీఐ అధికారులు సమాచారం ఇచ్చారు. అయితే, వైద్య చికిత్స కోసం అమెరికాకు వెళ్లి అక్కడే ప్రభాకర్ రావు ఉండి పోయారు.

# రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తోంది

● రైతు బంధు, రుణమాఫీ పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ సర్కార్
● రేవంత్ రెడ్డిని పట్టించుకోని కాంగ్రెస్ అగ్రనాయకత్వం ● మాజీ మంత్రి హరీష్ రావు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయినా..ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లాలోని రుద్రంలో గల గణేష్ గడ్డ ఆలయంలో మాజీ మంత్రి హరీష్ రావు పూజలు నిర్వహించారు. పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి పాదయాత్రకు మద్దతుగా పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తోంది.. ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలేవో.. నీళ్ళేవో ప్రజలకు తెలిసిపోయింది అని మండిపడ్డారు. ఆనాడు ఎల్ఆర్ఎస్ ఫ్రీ అని చెప్పి.. ఇప్పుడు ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ అని ఫైర్ అయ్యారు. ఇక, రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి చెప్పేవి అన్ని అబద్ధాలే.. అసెంబ్లీలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టిలకు రుణమాఫీపై సవాల్ విసిరితే ఉలుకులేదు, పలుకు లేదు అని హరీష్ రావు అన్నారు. ఇక, కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ రెడ్డి పడగొట్టాడు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. దేశ సగటులో జీఎస్టీ తగ్గిందంటే దానికి కారణం రేవంత్ రెడ్డే.. కేసీఆర్ చెట్లు పెడితేరేవంత్ రెడ్డి నరుకుతా అంటాడు.. ఇక, హైడ్రాతో పేదల ఇల్లు కూల్చాడు.. కేసీఆర్ ది సాగు బాషా అయితే రేవంత్ రెడ్డిది చావు బాషా అని మండిపడ్డాడు. రేవంత్ రెడ్డి పని ఢిల్లీలో కూడా అయిపోయింది.. బీసీల ధర్నాకు ఢిల్లీలోనే ఉన్న రాహుల్ గాంధీ ధర్నాకు రాలేదు.. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్టించుకోవడం లేదని తేల్చి చెప్పాడు. హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి క్షమాపణలు



చెప్పాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూలో అడవులు నరికిన రేవంత్ రెడ్డికి మూగ జీవాల ఉసురు తగులుతుంది అని హరీష్ రావు శాపనార్థాలు పెట్టాడు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మంత్రులు కూడా వినడం లేదు అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ పాలన అంతా సగం సగం.. ఆగం ఆగం ఉందన్నారు. దేవుడినే మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణ రేవంత్ రెడ్డి చేతికి ఇస్తే అంత ఆగం చేస్తున్నాడు.. ఏడాదిలోనే లక్ష 50 వేల కోట్ల రూపాయల అప్పు చేశాడు.. రేవంత్ రెడ్డి వచ్చాక కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లకు రంగులు మాత్రం వేస్తున్నారు.. 10 ఏళ్లు దేశం మొత్తం తెలంగాణ వైపు చూసింది.. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి, కేసీఆర్ కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన 10కి 10 సీట్లు గెలిచి కేసీఆర్ కి గిఫ్ట్ ఇవ్వాలని హరీష్ రావు పిలువునిచ్చారు.

# పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను తగ్గించాలి

● రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతోంది
● రాష్ట్రాల హక్కులను కబళిస్తోంది ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు



క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్ల పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని కోట్లాది ప్రజల తరవున రాసిన ఈ లేఖలో, ప్రజల తరవున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఏపీకి తెలంగాణ నీళ్లు

● రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన కొనసాగుతుంది..
● ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు
● మాజీమంత్రి జగదీష్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ నీళ్లను ఏపీ ప్రభుత్వం దోచుకొని పోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో కృఎష్ణా-గోదావరి జలాల్లో మనకున్న వాటాను పూర్తిగా వినియోగించుకున్నారని తెలిపారు. కానీ, ఇవుడు తెలంగాణ నీళ్లను దొంగలించుకుని పోతున్నారు అని ఆరోపించారు.

# ఫీజుల బకాయిలు చెల్లించండి

● హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ నేత టి.కిషోర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు, జి.అనంతయ్య, నీలం వెంకటేష్, సి.రాజేందర్, వేణు యాదవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృఎష్ణయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ముగిస్తున్న గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు దాదావు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని కోరారు. ఎలా సంవత్సరాల తరబడి పెండింగ్ లో పెట్టడం వలన విద్యార్థులు ఈ స్కీం క్రింద విద్యార్థులు ఊగిలాడుతున్నారన్నారు. హాస్టల్ మెస్ బకాయిలు అద్దె చెల్లించాలి. బీసీ/ఎస్సీ/ఎస్టీ హాస్టళ్ళ మెస్ బకాయిలు నాలుగు నెలలుగా చెల్లించడం లేదు. అలాగే అద్దె భవనాల బకాయిలు మూడు సంవత్సరాల నుంచి చెల్లించడం మానేశారు. దీనివలన మూసివేసే ప్రమాదం అయింది. అదేవిధంగా విదేశీ విద్య స్టై ఫండ్ 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నవి. వెంటనే చెల్లించాలని కోరారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320 బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనాలు నిర్మించకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్, స్కై ఓవర్స్ అండర్ -వర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకో్, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను



తీర్చిదిద్దవలసిన హస్టళ్ళు, గురుకురాలు - సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బిసి విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం. ఇది దేశానికి తీరని నష్టం.స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చువుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.

**Kakinada Municipal Corporation**

'e' Procurement Notification

Roc. No. 6673/2020/E5, Dt : 08-04-2025

Tenders invited through ap e procurement platform for 01 work with an estimated contract value of Rs.1,75,13,600/- from the eligible contractors in the following manner.

One Work for an amount of Rs.1,75,13,600/-

Last date and time for downloading bid documents : 25.04.2025 upto 10:00 AM

Last date and time for submission of bids : 25.04.2025 upto 10:30 AM

Tender inviting Authority :
Commissioner, Municipal Corporation, Kakinada.
Mail : kkd_mplcorp@yahoo.com
Call Centre Phone : 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in

Yours faithfully,
Sd/- Bhawna, I.A.S.,
Commissioner,
Municipal Corporation, Kakinada

సూర్య

విజయవాడ
గురువారం
10 ఏప్రియల్ 2025




# సంపాదకీయం

suryaeditpage@gmail.com

కాంగ్రెస్ పార్టీ భారతదేశంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ. 140 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ మూలాలు ఇప్పుడు భారతదేశంలో చెరిగిపోతున్న చాయలు కనిపిస్తూ ఉన్నాయి. బీహార్ ,ఉత్తరప్రదేశ్ ,పశ్చిమ బెంగాల్, ఒడిశా ,తమిళనాడు,జార ండ్ వంటి రాష్ట్రాల్లో ఎప్పటి నుండో కాంగ్రెస్ అసలు అధికారంలోనే లేదు. తాజాగా ఈ ఏప్రిల్ ఎనిమిదన అహ్మదాబాద్ లో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం కోసం దేశ వ్యాప్తంగా నాయకులు సమావేశమయ్యారు. అయితే ఇప్పటికే దశాబ్దాలుగా గుజరాత్ లో అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇక్కడ సమావేశం అవ్వడం వల్ల కాంగ్రెస్ తిరిగి పుంజుకునే దిశగా కార్యాచరణ రూపుదిద్దుకుంటుందా లేదా అన్నది భవిష్యత్తుకే వదిలేసే ప్రశ్న. కానీ ముఖ్యంగా కాంగ్రెస్ లో అంతర్గత కలహాల వల్లే ఎక్కువ బలహీనపడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం మాత్రం కీలకమైనదే.

కాంగ్రెస్ బలహీనపడటానికి ప్రధాన కారణాలను గమనిస్తే బీ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా బలంగా ఉండాలంటే ప్రజలతో సరైన సంబంధాన్ని కలిగించుకో గాలగాలి.. కానీ కాంగ్రెస్ ఇప్పటి వరకు ప్రజలతో, ముఖ్యంగా రాష్ట్ర స్థాయిలో సరైన సంబంధాలు ఏర్పరచుకోలేకపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండగా, దాని నాయకులు ప్రజల సమస్యలను

## బిజెపికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ఎదగగలదా?

పరిష్కరించడంలో పెద్దగా ఆసక్తి చూపించలేదు. తెలంగాణ ఉద్యమం తరువాత, బి ఆర్ ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత, ప్రజలు కాంగ్రెస్ నుండి దూరం పడిపోయారు. సోషల్ మీడియా ద్వారా బి ఆర్ ఎస్ మరియు బిజెపి తమ ప్రచారాలు బాగా చేస్తున్నాయి, కానీ కాంగ్రెస్ తన పథకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్ళడంలో విఫలమైంది.కాంగ్రెస్ పార్టీ యొక్క మరో పెద్ద సమస్య యువత లోపం. ఇటీవల కాలంలో, బిజెపి మరియు ఇతర ప్రాంతీయ పార్టీలు యువతతో బాగా సంబంధాలు ఏర్పరచుకుని, కొత్త తరం నాయకులను ఎదుగనిచ్చాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి యువ నాయకులు లేకపోవడం, రాజకీయ రంగంలో యువతను ఆపాదించడంలో విఫలమైంది. తెలంగాణ వంటి రాష్ట్రాలలో, బిజెపి మరియు బి ఆర్ ఎస్ తమ యువ నాయకులతో ప్రజల మధ్య ఎక్కువ ప్రాభవం చూపుతుండగా, కాంగ్రెస్కు యువత మధ్య అనుసంధానం లేకపోయింది.కాంగ్రెస్ పార్టీకి మరో ముఖ్యమైన సమస్య ఆర్థిక వనరుల కొరత. రాజకీయాలు నిర్వహించడానికి అవసరమైన ఆర్థిక వనరులు, ప్రచారం చేసే సామర్థ్యం లేకపోవడం, బిజెపి మరియు ఇతర ప్రాంతీయ పార్టీలతో పోటీ చేయడంలో కాంగ్రెస్ను తీవ్రంగా అడ్డుకుంటున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ, ఆర్థిక సంక్షోభం మరియు పార్టీ నిర్వహణ ఖర్చులు పెరిగాయి. బిజెపి కి ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయి, కానీ కాంగ్రెస్ తన వనరులను సమకూర్చుకోవడంలో కష్టం ఎదుర్కొంటోంది.

కాంగ్రెస్ ప్రధానంగా పార్లమెంటరీ స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టింది, ప్రాంతీయ అవసరాలను, ప్రజల అభ్యర్థనలను సరైన రీతిలో గుర్తించి వాటి కోసం పథకాలను అమలు చేస్తున్నా వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళలేక పోతుంది. సోషల్ మీడియా వాడకం కూడా కొన్ని వాటిలో అనేక చోట్ల తక్కువగా ఉంది. ప్రధానంగా బిజెపి నియంత్రణతోపాటు ప్రాంతీయ పార్టీల ఆధిక్యత. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఓడిశా, గుజరాత్ వంటి రాష్ట్రాలలో డి ఎం కె , వై ఎస్ ఆర్ సి పి,బిజెడి ,ఎ ఐ ఎ డి ఎం కె వంటి స్థానిక పార్టీలు మాత్రమే కాంగ్రెస్కు శక్తి పంచుకోడానికి అవకాశం ఇవ్వలేదు. వారు తమ ప్రాంతీయ అభిరుచులు మరియు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు నిర్వహిస్తారు, కావున కాంగ్రెస్ తన ప్రతిపక్షంగా పోటీ చేయడానికి సమర్థంగా నిలబడలేదు.

కాంగ్రెస్ పార్టీకి యువతలో నమ్మకాన్ని పెంచడం అత్యంత ముఖ్యం. సోషల్ మీడియా, డిజిటల్ వ్యూహాలు, ఇంటర్నెట్ ఆధారిత ప్రచారాలు వీటిని ఉపయోగించి యువతను ఆకర్షించడం చాలా అవసరం. పార్టీ నాయకత్వం కొత్త యువ నాయకులను వృద్ధిచెయ్యడం, వారికి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసే అవకాశాలు ఇవ్వడం, మరియు రాజకీయ రంగంలో వారి పాత్రను పెంచడం ద్వారా యువతలో విజయం సాధించవచ్చు.పార్టీకి కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చడం ముఖ్యం. బిజెపి మరియు ప్రాంతీయ పార్టీలే తమ రాజకీయ కార్యకలాపాలను నిర్వహించడానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఏర్పరచుకున్నాయి. కాంగ్రెస్ కూడా ఈ దిశగా చర్యలు తీసుకోవాలి. ఆర్థిక సహాయం కోసం నూతన వ్యూహాలు, ప్రత్యేక విరాళాలు, సహకార సంస్థలు నుండి పునరుద్ధరణ చర్యలు తీసుకుంటే, పార్టీకి ఆర్థికంగా స్థిరపడటం కష్టం కాదు.ప్రజా సంక్షేమ పథకాలు మరియు ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి. బిజెపి మరియు బి ఆర్ ఎస్ తన ప్రాంతీయ అభిరుచులను తీర్చే పనిలో ఉంటే, కాంగ్రెస్ కూడా అదే విధంగా ప్రజల అవసరాలకు స్పందించాలి. స్వయం ప్రతిపత్తి ప్రాజెక్టుల ద్వారా ప్రజల నుంచి విశ్వాసం పొందడం, పలు సామాజిక సంక్షేమ పథకాలు పరిగణనలో పెట్టడం ద్వారా పార్టీకి ప్రజలలో తిరిగి గుర్తింపు పొందవచ్చు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ కి యువ నాయకుల అవసరం ఉంది.అలాగే దేశం అంతా విస్తరిస్తున్న బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పకుండా తాము చేస్తున్న పనులను ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో నాయకులు తీసుకువెళ్ళాలి. అంతర్గత కలహాలు పూర్తిగా మాయమైతే తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట కూడా గట్టిగా ప్రజాదరణ పొందే అవకాశాలు కనబడటం లేదు. ఈ సమావేశంలో ఇక నుండి నాయకత్వ విషయంలో కూడా జిల్లా స్థాయి నుండి పూర్తిగా సంస్కరణలు చేపట్టబోతున్నట్టు ప్రకటించారు. ఏదేమైనా ఇప్పుడు కాంగ్రెస్ సత్వరం బిజెపికి తగ్గ జాతీయ పార్టీగా నిలదొక్కుకోకపోతే మాత్రం ఇక కాంగ్రెస్ కనుమరుగైపోవడం ఖాయం.

# గవర్నర్ల బాధ్యతలను గుర్తు చేసిన సుప్రీమ్ కోర్ట్!

■ రాష్ట్రపతికి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న గవర్నర్లు ■ తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవీపై తీవ్రంగా విమర్శలు ■ పెండింగ్ లో బిల్లులు ఉంచడాన్ని న్యాయ ఉల్లంఘన చర్య అన్న ధర్మాసనం ■ గవర్నర్ రవీ పాకెట్ వీటోను ఉపయోగించడాన్ని తప్పు పట్టిన కోర్టు ■ ప్రజల కోసం ఉత్తమమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిది?





తేజస్వి
హైదరాబాద్


భారతదేశంలో గవర్నర్ల పాత్ర ప్రధానంగా రాష్ట్రపతికి ప్రతినిధులుగా ఉండటం. రాష్ట్ర గవర్నర్లు, తమ ప్రాదేశిక ప్రభుత్వాల పనులను సమీక్షించి, రాజ్యాంగపరమైన విధానాలను అమలు చేసే బాధ్యత కలిగి ఉంటారు. అయితే, కొన్ని సందర్భాలలో, గవర్నర్లు తన అధికారాన్ని దుర్వినియోగం చేయడం,, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలను అనేక రోజులపాటు గడువు ముగిసిన తరువాత కూడా పెండింగ్ లో ఉంచడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ తరహా ప్రవర్తనతో తమిళనాడు గవర్నర్ రవి విషయంలో సుప్రీం కోర్టు ఇటీవల తీసుకున్న తీర్పు గవర్నర్ల ఈ రకమైన ప్రవర్తనకు ఒక చెంపపెట్టులా నిలిచింది. సుప్రీం కోర్టు మంగళవారం తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవీపై తీవ్రంగా విమర్శలు చేసింది. గవర్నర్ తన కార్యాలయంలో 10 బిల్లులను ఏకకాలంలో పెండింగ్లో ఉంచినందుకు కోర్టు ఆయనను దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు పరిగణించి, సుప్రీం కోర్టు వాటిని ఆమోదిస్తూ అరుదైన చర్య తీసుకుంది. కోర్టు తన విశేష అధికారాలను ఆర్టికల్ 142 కింద ఉపయోగించి "పూర్తి న్యాయం" అందించిందని తెలిపింది.

ఆర్టికల్ 142 భారత రాజ్యాంగంలోని ఒక కీలకమైన అంశం, ఇది సుప్రీం కోర్టుకు అద్భుతమైన అధికారాలను ఇచ్చింది. గతంలో ఈ అధికారం అరుదుగా ఉపయోగించబడింది. కానీ, ఇటీవల కొన్నేళ్లలో ఈ అధికారం ఎక్కువగా వినియోగించబడింది. మంగళవారం, న్యాయ మూర్తి జేబీ పడివాలా మరియు రామ మహదేవన్ కూడిన ధర్మాసనం , గవర్నర్ బిల్లులను తమిళనాడు గవర్నర్ రవి )పెండింగ్లో ఉంచడాన్ని న్యాయ ఉల్లంఘన చర్య అని ప్రకటించింది. కోర్టు గవర్నర్ రవీ పాకెట్ వీటోను ఉపయోగించడాన్ని కూడా తప్పు పట్టింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ సుప్రీం కోర్టు తీర్పును గొప్ప విజయంగా కొనియాడారు, కాగా డీఎంకే కార్యకర్తలు ఈ తీర్పును అంగీకరించి, ఆత్మీయంగాసంబరాలు చేసుకున్నారు. సుప్రీం కోర్టు యొక్క మంగళవారం తీర్పును కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ దేశంలోని ప్రజాస్వామ్య, రాష్ట్రపాలనిక వ్యవస్థకి గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఇదే సమయంలో తమిళనాడు నుండి కాంగ్రెస్ ఎంపీ సశికాంత్ సెంటిల్ ఈ తీర్పును "తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద విజయం" అని ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం, సుప్రీం కోర్టు తన అధికారంతో "పూర్తి న్యాయం" కోసం అవసరమైన ఆజ్ఞలు ఇవ్వగలదు. ఈ ఆజ్ఞలు భారతదేశంలో అన్ని ప్రాంతాలలో అమలు చేయబడతాయి.

గవర్నర్లు మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సానుకూల సంబంధాలు ఉంటే, రాష్ట్ర రాజకీయాలు సాఫీగా కొనసాగవచ్చు. గవర్నర్లు ముఖ్యం గా రాజ్యాంగ పద్ధతులు పాటించడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించి, ప్రజల అభ్యర్థనలు తీర్చేలా పరిష్కార మార్గాలు కనుగొంటారు.గవర్నర్ మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య సరైన సంబంధం, సమన్వయంతో ఉండడం ప్రభుత్వానికి ముఖ్యమైనది. రాజ్యాంగ ప్రకారం గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వాన్ని పీడించకుండా, ప్రజల కోసం ఉత్తమమైన నిర్ణయాలు తీసుకోవాలి.గవర్నర్ ఆమోదం ఇవ్వడం, రాష్ట్రంలో న్యాయపరమైన చట్టాలను రూపొందించడం, పార్లమెంట్ లేదా అసెంబ్లీ బిల్లులను సమీక్షించడం ఇవన్నీ గవర్నర్ల చట్టపరమైన బాధ్యతలలో భాగమే.

గవర్నర్లు, కొన్ని సందర్భాలలో పాకెట్ వీటో అనే పద్ధతిని అనుసరిస్తారు. దీనితో, వారు బిల్లులను ఎక్కువ కాలం పాటు పెండింగ్లో ఉంచడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వాలకు కష్టాలు సృష్టిస్తారు. గవర్నర్ రవీ, తమ అధికారాన్ని సరిగా ఉపయోగించకుండా, పాకెట్ వీటో ప్రక్రియను అనుసరించారు.ఈ చర్యని సుప్రీమ్ కోర్టు తప్పు పట్టింది.పాకెట్ వీటో అంటే, గవర్నర్ జారీ చేసిన బిల్లులను అనుమతిం చకుండా, వాటిని పెండింగ్ లో ఉంచడం. ఈ పరిస్థితి, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పాలనలో ప్రజల మానవ హక్కులను, ప్రజా సంక్షేమాన్ని పరిమితం చేయడం ద్వారా రాజ్యాంగాన్ని ప్రక్కన పెట్టడం గా భావించబడుతుంది.

గవర్నర్లు తమ అధికారాన్ని, అనేక సందర్భాలలో, రాజకీయ ఉద్దేశ్యంతో వాడుతున్నట్లు కనిపిస్తుంటారు. కొన్ని చోట్ల, సూచనలుగా, పర్యవేక్షణగా తమ నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రతిఘటించిపోతున్నాయి.గవర్నర్ ఒక బిల్లును పెండింగ్లో ఉంచడం, అది ప్రభుత్వం లేదా ప్రజల ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఈ సమయంలో, పార్టీల రాజకీయాలు పెరుగుతాయి. పార్టీలు, నాయకులు, రాజ్యాంగ వ్యవస్థలు భవిష్యత్తులో ఉన్న రాజకీయ మార్పుల గురించి కుతంత్రాలను రూపొందిస్తాయి. సుప్రీం కోర్టు ఇచ్చిన తమిళనాడు గవర్నర్ రవీపై తీర్పు, గవర్నర్ల ప్రవర్తనను మార్చడంలో ప్రధాన మైలురాయిగా నిలిచింది. గవర్నర్లు సరైన సమయంలో, రాజ్యాంగాన్ని బట్టి నిర్ణయాలు తీసుకోవడం, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును నిర్దేశించడానికి మరియు ప్రజల సంక్షేమానికి కీలక పాత్ర పోషిస్తుంది.

ఈ సందర్భంగానే సుప్రీమ్ కోర్టు గవర్నర్ ఎలా ఉండాలి అన్న అంశంపై కూడా పలు సూచనలు చేసింది. గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి వ్యవహరించాలి. రాష్ట్ర ప్రభుత్వంతో రాజకీయంగా వ్యవహరించకుండా, ప్రభుత్వ సన్నిహితుడిగా వ్యవహరించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికైన ప్రభుత్వానికి అడ్డుగోడలా వ్యవహరించకూడదు. ఎల్లప్పుడూ రాజ్యాంగ విధులను సక్రమంగా నిర్వర్తించాలి. తానూ చేసిన ప్రమాణస్వీకారానికి కట్టుబడి పని చేయాలి. తానూ తీసుకునే చర్యలు జనామోదానికి దగ్గరగా ఉన్నాయా ,రాజ్యాంగం ప్రకారం ఉన్నాయా అని స్వీయ పరిశీలన చేసుకోవాలిబీ ఈ సూచనలకు కట్టుబడి ఇక నుండి అయినా గవర్నర్లు వ్యవహరిస్తే ప్రభుత్వాలకు ఎ ఆటంకాలు ఎదురు కావు. ఏదేమైనా తమిళనాడు గవర్నర్ విషయంలో అత్యున్నత న్యాయస్థాన జోక్యం మాత్రం ఇక నుండి ప్రభుత్వానికి,ప్రజ్కలకు మధ్య ఎటువంటి భేదాలు తలెత్తకుండా ఉండటానికిబీ రాజకీయాలు ప్రజాప్రయోజనాలను ధ్వంసం చేయకుండా ఉండటానికి దోహదపడతాయని ఆశిద్దాం!

# డీ లిమిటేషన్ పై పోరాటానికి తమిళనాడు వేదిక



■ అన్ని పార్టీలను ఏకం చేస్తున్న సిఎం స్టాలిన్ ■ తమిళ ఆర్థిక విజయంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పాత్ర ■ రాష్ట్ర జిడిపి కి గణనీయంగా తోడ్పడుతున్న ఐటి మరియు ఐటిఈఎస్కంపెనీలు ■ నైపుణ్యం కలిగిన కార్మికుల పెద్ద సమూహానికి నిలయంగా రాష్ట్రం ■ రాష్ట్రంలో కార్యకలాపాలను ఏర్పాటు కు విదేశీ పెట్టుబడులు రాక


తరిగోపుల నారాయణస్వామి
9490738499


భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో తమిళనాడు రాష్ట్రం, ఒక ప్రత్యేకమైన వైరుధ్యంతో కూడిన సంచలనాల వేదికగా చెప్పవచ్చు . అటు భాషా పరంగా ,సాంస్కృతికపరంగా, అదే సమయంలో డీ లిమిటేషన్ అంశం మీద, రాజకీయంగా సమూహాలను ఏర్పాటు చేసి, పోరాటం చేయడం ఒక భాగం అయితే, రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో కూడా, తన ప్రతిభను చూపుతున్నది .ముగిసిన ఆర్థిక సంవత్సరంలో తమిళనాడు అత్యధిక స్థూల ఆర్థిక అభివృద్ధి వృద్ధి రేటును సాధించింది .మరియు ఈ విజయానికి అనేక కారణాలు న్నాయి.రాష్ట్రం యొక్క బలమైన పారిశ్రామిక స్థావరం, ప్రాథమిక కారకాల్లో ఒకటి, వస్త్రాలు, ఆటోమోటివ్ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి విభిన్న పరిశ్రమలు వృద్ధిని పెంచుతున్నాయి. తమిళనాడులో పెద్ద సంఖ్యలో చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయి, ఇవి ఉపాధి అవకాశాలను అందిస్తాయి. మరియు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహ దం చేస్తాయి. తమిళనాడు ఆర్థిక విజయంలో మౌలిక సదు-పాయాల అభివృద్ధి కూడా కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం తన రోడ్ నెట్వర్క్, పోర్టులు మరియు విమానాశ్రయాలను అభివృద్ధి చేయడంలో భారీగా పెట్టుబడి పెట్టింది, ఇది పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారింది.

తమిళనాడు యొక్క అత్యంత అభివృద్ధి చెందిన సేవల రంగం వృద్ధికి మరో కీలక చోదకమైనది, రాష్ట్ర జిడిపి కి ఐటి మరియు ఐటిఈఎస్కంపెనీలు గణనీయంగా తోడ్పడుతున్నాయి. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన కార్మికుల పెద్ద సమూహానికి నిలయంగా ఉంది, ఇది విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలను ఏర్పాటు చేయడానికి చూస్తున్న కంపెనీలకు అనువైన ప్రదేశం.

వ్యవసాయ వృద్ధి కూడా ఆకట్టుకుంది, రాష్ట్రం పత్తి, చెరకు మరియు వరి వంటి పంటల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. నీటిపారుదల మరియు ఇతర మౌలిక సదుపాయాలలో పెట్టుబడుల వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగం లాభపడింది.

ఈ అంశాలతో పాటు, తమిళనాడులో ఆర్థిక వృద్ధిని నడపడంలో ప్రభుత్వ కార్యక్రమాలు కూడా కీలక పాత్ర పోషించాయి. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడానికి పెట్టుబడిదారులకు రాయితీలు మరియు ప్రోత్సాహకాలు అందించడం వంటి విధానాలను అమలు చేసింది. తమిళనాడు యొక్క వ్యూహాత్మక స్థానం మరొక ప్రయోజనం, రాష్ట్రం భారతదేశం యొక్క ఆగ్నేయ తీరంలో ఉంది .మరియు అనేక ప్రధాన ఓడరేవులకు గమ్యస్థానమై ఉన్నది. ఇది వస్తువులను ఎగుమతి చేయాలనుకునే కంపెనీలకు అనువైన ప్రదేశంగా చేస్తుంది.రాష్ట్రం యొక్క అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి ఆర్థిక వృద్ధిని నడిపించే మరో ముఖ్య అంశం తమిళనాడు పెద్ద సంఖ్యలోవిద్యాసంస్థలకు నిలయం, నైపుణ్యం కలిగిన కార్మికుల స్థిరమైన ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుంది.

ఫ్లెక్ట్రానిక్స్, మోటరోలా మరియు సామ్సంగ్ వంటి కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ఏర్పాటు చేయడంతో విదేశీ పెట్టుబడులు తమిళనాడుకు కూడా ఆకర్షించబడ్డాయి. ఇది ఆర్థిక వృద్ధిని సాధించడానికి మరియు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దోహదపడింది. తమిళనాడులో విశేషమైన పట్టణాభివృద్ధి ఉండడం గొప్ప విషయం. వివిధ రంగాల వారీ సహకారం పరంగా, రాష్ట్ర స్థూల ఆదాయంలో 54 శాతం సేవలు, 33 శాతం వస్త్ర పరిశ్రమలు మరియు 13 శాతం వరకు వ్యవసాయం దోహదపడతాయి. తమిళనాడు యొక్క ఆర్థిక వృద్ధి రేటు ఆకట్టుకుంది, ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం 9.69% వృద్ధి రేటును సాధించింది , ఇది జాతీయ సగటు కంటే చాలా ఎక్కువ. 2025-26 లో తమిళనాడు తలసరి ఆదాయం మరింత ఎక్కువ స్థాయిలో పెరిగే అవకాశం ఉన్నట్టు ఆర్థిక సర్వే చెబుతున్నది.

ఎగుమతులు పరంగా, తమిళనాడు వస్త్రాలు, తోలు మరియు ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువుల ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. ఐటి మరియు ఐటిఈఎస్ రంగాల వృద్ధి కార ణంగా రాష్ట్ర ఎగుమతులు సంవత్సరాలుగా క్రమంగా పెరుగుతు న్నాయి.మొత్తంమీద తమిళనాడు ఆర్థిక విజయానికి బలమైన పారిశ్రామిక స్థావరం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అత్యంత అభివృద్ధి చెందిన సేవల రంగం, వ్యవసాయ వృద్ధి, ప్రభుత్వ కార్యక్ర మా లు, వ్యూహాత్మక స్థానం, అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు విదేశీ పెట్టుబడులు వంటి అంశాల సమ్మేళనం కారణమని చెప్పవచ్చు. రాజకీయంగా తమిళనాడులోని రాజకీయ పార్టీలు, ఆ రాష్ట్రంలో ప్రత్యర్థ పార్టీలుగా ఉన్నప్పటికీ, ఆ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి మరియు వారి యొక్క సాంస్కృతిక, భాషాపరమైన విషయాలలో,జాతీయస్థాయిలో ఒకే అభిప్రాయంతో పోరాడడం, ఆ రాష్ట్రంలో గల ఒక విశిష్టమైన గొప్ప లక్షణముగా చెప్పవచ్చు. అందు వల్లనే ప్రతి సంవత్సరం ఆ రాష్ట్రం యొక్క స్థూల ఆర్థిక ఆదాయ అభివృద్ధి గణనీయంగా పెరుగుతున్నది. ఇదే ఒరవడి మిగిలిన రాష్ట్రాలు కూడా అలవాటు చేసుకుని, ఆర్థిక అభివృద్ధి సాధించాలి .అప్పుడే స్థూల జాతీయ ఆర్థిక అభివృద్ధి మెరుగవుతుంది. దేశం గణనీయమైన అభివృద్ధిలో ముందుకు సాగుతుంది.

# అమెరికాలో ఓపీటీ పాలసీలో మార్పు

## 3 లక్షల భారతీయ విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం

అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసుకునే భారతీయ విద్యార్థుల భవిష్యత్తు ఇప్పుడు అనిశ్చితిలోకి వెళ్లింది. ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ కొత్త బిల్లు, ఓపీటీ (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) ప్రో గ్రామ్ ను రద్దు చేయాలనిచూస్తోంది. ఈ పాలసీ మార్పు వల్ల, అమె రికాలో డిగ్రీ పూర్తి చేసిన తర్వాత 3 సంవత్సరాలు పని చేసే అవ కాశం కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రస్తుతం అమెరికాలో చదువు తున్న 3 లక్షల మంది భారతీయ విద్యార్థులకు ఇది పెద్ద షాక్.

ఓపీటీ అంటే ఏమిటి? ఇది ఎందుకు ముఖ్యమైనది? అంటే ఇది అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసిన విదేశీ విద్యార్థులకు ఇచ్చే ఒక ప్రత్యేక అనుమతి. దీని ద్వారా, ఎఫ్-1 విద్యార్థి వీసా ఉన్నవారు తమ కోర్సు పూర్తి అయిన తర్వాత 12 నెలల పాటు ఏదైనా పని చేసుకోవచ్చు. స్టెమ్ (%ూజువీ%) (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) విభాగాల్లో చదివుకున్న వారికి అదనంగా 24 నెలలు ఎక్స్టెన్షన్ ఇస్తారు. ఈ సమయంలో, విద్యార్థులు హెచ్ -1 బీ వీసా కోసం అర్హత సాధించడానికి ప్రయత్నిస్తారు.

భారతీయ విద్యార్థులకు ఓపీటీ ఒక వరం.ఇది లేకపోతే, వారు డిగ్రీ పూర్తి చేసిన తర్వాత వెంటనే అమెరికా వదిలి వెళ్లాల్సి వస్తుంది. ఇది వారి కెరీర్ భవిష్యత్తుపై పెద్ద ప్రభావం చూపుతుంది.

**ట్రంప్ ఎందుకు ఓపీటీ ని రద్దు చేయాలనుకుంటున్నారు?**

ట్రంప్ ప్రభుత్వం, ఓపీటీ విదేశీ విద్యార్థులు అమెరికన్ల ఉద్యోగాలను దోచుకుంటున్నారని ఆరోపిస్తోంది. కానీ నిజానికి, స్టెమ్ (%ూజువీ% )రంగాల్లో అమెరికాలో నైపుణ్యం కలిగిన శ్రమికుల టోటు చాలా ఉంది. భారతీయులు మాత్రమే %న-1దీ% వీసాల్లో 70 శాతం కంటే ఎక్కువ మంది ఉన్నారు. సిలికాన్ వ్యాలీలో అనేక టెక్ కంపెనీలు భారతీయుల ప్రతిభ పై ఆధారపడి ఉన్నాయి.

**ఈ ఓపీటీ రద్దు అయితే ఏమవుతుంది?**




డిగ్రీ పూర్తి అయిన తర్వాత వెంటనే అమెరికా ను వదిలి వెళ్లాల్సి వుంటుంది. ఇది చాలా మంది విద్యార్థులకు భారీగా ఆర్థిక నష్టం కలిగిస్తుంది. ఎందుకంటే వారు చదవుకోవడానికి భారీ మొత్తంలో బ్యాంకు ఋణాలు తీసుకుంటారు.

**అమెరికా యూనివర్శిటీలకు కూడా నష్టమే:**

అమెరికా విశ్వవిద్యాలయాలు సుమారు 9 బిలియన్ డాలర్ల విదేశీ విద్యార్థుల ఫీజులపై ఆధారపడి నడుస్తున్నాయి.ఇప్పటికిప్పుడు ఓపీటీ రద్దు అయితే, భారతీయ విద్యార్థులు కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. అలాగే ఈ చర్య అమెరికా టెక్ పరిశ్రమకు కూడా షాకే. మన ఓపీటీ హోల్డర్లు టెక్నాలజీ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు లేకపోతే, అక్కడ ఇన్నోవేషన్ నెమ్మదిస్తుంది.

**ఇప్పుడు మనం విద్యార్థులు ఏమి చేయాలి?**

ఈ బిల్లు ఇంకా ఆమోదం పొంద లేదు, ట్రంప్ ఒక్కోక్క విషయంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు. ఎందుకైనా మంచింది విద్యార్థులు ముందుగానే ప్రణాళికలు రూపొందించు కోవాలి. ధైర్యంగా ఉండాలి.రానున్న పరిస్థితులను ముందుగా అంచనా వేసుకోవాలి. కొందరు ఇతర దేశాలలో అవకాశాలు అన్వేషిస్తున్నారు, మరికొందరు ఇండియాలోనే జాబ్ మార్కెట్లో ప్రవేశించాలనుకుంటున్నారు.

అమెరికా మొదటి నుంచీ ప్రతిభను ఆదరించే దేశంగా పేరు పొందింది. కానీ ఇప్పుడు, అది ఇప్పుడు ట్రంప్ పాలనలో తలుపులు మూసుకుంటోంది.ఓటీపీ రద్దు భారతీయ విద్యార్థులకు మాత్రమే కాదు, అమెరికా ఎకానమీకి కూడా నష్టం కలిగిస్తుంది. ఈ నిర్ణయం వల్ల, ప్రపంచంలోనే టాలెంట్ మైగ్రేషన్ పట్టాలు తప్పే ప్రమాదం ఉంది. ట్రంప్ కు హితవు చెప్పేవారు లేరు.చెప్పినా వినిపించుకోని మొండి ఘటం.కనుక మన విద్యార్థులు బెంబేలు పడకుండా ఇప్పుడు రానున్న పరిణామాలు అంచనా వేసి జాగ్రత్తగా ముందుకు సాగాల్సిన సమయం ఇది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
విజయవాడ
గురువారం
10 ఏప్రిల్ 2025



suryachitramagazine@gmail.com



# 'రాజాసాబ్' అప్‌డేట్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో "రాజాసాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనానికి వెళ్లారు దర్శకుడు మారుతి. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా రెబెల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా అప్‌డేట్ కోసం రిక్వెస్ట్ చేయగా.. సమాధానం ఇస్తూ షూటింగ్ అప్‌డేట్ చెప్పారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి స్పందిస్తూ – "రాజా సాబ్" సినిమా షూటింగ్ చాలా పాజిటివ్ వైబ్స్ తో చేస్తున్నాం. కొంత టాకీ పార్ట్, సాంగ్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. వివిధ కంపెనీలు సీజీ వర్క్స్ చేస్తున్నాయి. వాటి నుంచి వచ్చే ఔట్ పుట్ చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. సాంగ్స్ షూటింగ్ కంప్లీట్ అయితే లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తాం. సినిమా అంటే సమిష్టి కృషి. ఏ ఒక్కరి క్రాఫ్ట్ కాదు. ఎంతోమంది శ్రమ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంటుంది. అందుకే అనుకున్న టైమ్ కు కొంత ఆలస్యమవుతోంది. సీజీ వర్క్స్ కంప్లీట్ అయితే నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజాసాబ్" సినిమా విడుదల తేదీని ప్రకటిస్తుంది. ఈ సినిమా కోసం మేము పడిన కష్టాన్ని, మా ప్యాషన్ ను వీలైనంత త్వరగా మీకు చూపించాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**ప్రదీప్ యాంకర్‌గా యాక్టర్‌గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

చాలా లక్కీగా ఫీల్ అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్జేగా, టెలివిజన్ యాంకర్‌గా యాక్టర్‌గా ఇన్నోవేటివ్‌గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**

ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే ప్యాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం. ఫస్ట్ నుంచి లాస్ట్ చార్ట్ వరకు ప్రాపర్ ఎంటర్‌టైనర్ ఇది. ఫ్యామిలీ అంతా కూర్చుని సమ్మర్‌లో హ్యాపీగా చూసే సినిమా. ఫ్యామిలీ ఆడియన్స్ మా నుంచి ఎలాంటి కంటెంట్‌ని ఆశి స్తారో అలాంటి కంటెంట్ ఇందులో వుంది. ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చి హాయిగా ఎంజాయ్ చేయొచ్చు.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**

మా సినిమాలో కథే మంచి ఎంటర్‌టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**

ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్‌ని అనుకున్నాం. పవన్ కళ్యాణ్ డెబ్యు సినిమా టైటిల్‌తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్‌కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ టైటిల్‌తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్‌టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. స్క్రిప్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. డైరెక్టర్స్ నితిన్ భరత్ నాతో ఎప్పటి నుంచో జర్నీ చేస్తున్నారు. నా టైమింగ్ వాళ్ళకి తెలుసు. దానికి తగ్గట్టుగా ఈ కథని చాలా బ్యూటిఫుల్‌గా డిజైన్ చేశారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**

ఈ సినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్‌గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్‌గా సర్‌ప్రైజ్ అవుతారు.

# నీల్ సెట్స్‌లో మ్యాన్ ఆఫ్ మాసెస్





మాస్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మావెరిక్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి NTRNeel అని వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఈ ప్రాజెక్ట్ మీద ఇప్పటికే అంచనాలు ఆకాశాన్నంటేశాయి. ఈ క్రేజీ ప్రాజెక్ట్ చిత్రీకరణ ఇటీవల హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఘనంగా ప్రారంభమైంది. ఈ మూవీ సెట్స్‌లోకి ఎన్టీఆర్ ఎంట్రీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అభిమానుల ఎదురు చూపులకు తెర దించుతూ మేకర్లు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఏప్రిల్ 22 నుంచి సెట్స్‌లోకి ఎన్టీఆర్ అడుగు పెడుతున్నారు. ఏప్రిల్ 22 నుంచి ఎన్టీఆర్ మీద దర్శకుడు ప్రశాంత్ నీల్ అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించబోతోన్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం మరియు ఇతర భాషలలో విడుదల కానుంది. బ్లాక్ బస్టర్ చిత్రాలను అందిస్తూ సక్సెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రశాంత్ నీల్, ఈ ప్రాజెక్ట్‌కి భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఇమేజ్‌ను మరింత పెంచేలా ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరి కృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి భువన్ గౌడ సినిమాటోగ్రఫర్‌గా, రవి బస్రూర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ మూవీకి ప్రొడక్షన్ డిజైనర్‌గా చలపతి వర్క్ చేస్తున్నారు.

# 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు



పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్‌బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు. జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్‌బాబు, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.

# 'నారి నారి నడుమ మురారి' ఫస్ట్ సింగిల్

చార్మింగ్ స్టార్ శర్వా హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారి. సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. అనిల్ సుంకర ఎ.కె. ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్ పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి నిర్మించిన ఈ చిత్రంలో సాక్షి వైద్య, సంయుక్త కథానాయికలుగా నటిం



చారు. ఇప్పటికే, సినిమా నుండి ఫస్ట్ లుక్, ఇతర పోస్టర్లు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ సినిమా ఫస్ట్ సింగిల్ దర్శనమే రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విశాల్ చంద్రశేఖర్ దర్శనమే కోసం క్లాసిక్ మెలోడీని ఫ్రెష్ బీట్స్‌తో అద్భుతంగా కంపోజ్ చేశారు. మనసుని కట్టిపడేసే ట్రాక్ ఇది. యాజిన్ నిజార్ వోకల్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్తాయి, అతని వాయిస్ మెస్మరైజ్ చేసింది. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శర్వా ఎమోషన్స్ అద్భుతంగా వర్ణిస్తుంది. స్క్రీన్‌పై శర్వా చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. సంయుక్త అందంగా కనిపిస్తుంది. శర్వాతో మ్యాజికల్ కెమిస్ట్రీని పంచుకుంటుంది. వారు తమ ప్రేమకథను ప్రేక్షకులను అలరించే విధంగా పెర్ఫామ్ చేశారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్, యువరాజ్ సినిమాటోగ్రఫీ నిర్వర్తిస్తున్నారు. భాను బోగవరపు కథను రాశారు, నందు సావిరిగణ సంభాషణలను అందించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. అజయ్ సుంకర సహ నిర్మాతగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది.

# 'పోలీస్ వారి హెచ్చరిక'లో విలన్ల ప్రేమగీతం ఆవిష్కరణ



అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్థన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "సాధారణంగా సినిమాల్లో హీరో–హీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నా నమ్మకం. ఇలాంటి సరికొత్త పాటను ఆవిష్కరించే అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది," అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, "పోలీస్ వారి హెచ్చరిక' సినిమా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం," అని తెలిపారు. నిర్మాత బెల్లి జనార్థన్ మాట్లాడుతూ, "ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.






**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**